# బాలమణి బడ్జెట్

రేడియో నాటికలు



డా॥ మంతెన సూర్యనారాయణ రాజు

# బాలమణి బడ్జెట్
# రేడియోనాటికలు



డా॥ మంతెన సూర్యనారాయణ రాజు

***Balamani Budget***
(Radio Playlets)

©
**Manthena Suryanarayana Raju**

First Edition : September, 2013

Copies : 500

Artist : Bnem

**Address :**

**Dr. M. Suryanarayana Raju**
Divya Recby Apts,
Plot No. 316, Flat No. 302, 3rd Floor
6th phase, K.P.H.B., Hyderabad

**Vishalandra Book House**
**all Branches**

Navaodaya Book House
Hyderabad

Price : **Rs 100/-**

Page Editing : **DN Graphics**

Printing :

**Deepthi Printers**
Gandhi Nagar,
Hyderabad

ఈ నాటికలను ప్రదర్శించ గోరే వారు, ప్రసారం చేయగోరే వారు
విధిగా రచయిత నుండి అనుమతి తీసుకోగలరు.

విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | బాలామణి బడ్జెట్ | 1–8 |
| 2. | ఉత్తరాల దొంగలున్నారు జాగ్రత్త ! | 9–16 |
| 3. | భస్మహస్తం | 17–25 |
| 4. | ఆధిపత్యం | 26–34 |
| 5. | చీకట్లోచిదానందం | 35–41 |
| 6. | పాలనాగమ్మ | 42–49 |
| 7. | బానిస | 50–56 |
| 8. | శ్రీమతిగారి వంటల వైభోగం | 57–62 |
| 9. | నవచైతన్యం | 63–70 |
| 10. | సిగపట్టు ఆటకట్టు | 71 - 78 |
| 11. | తప్పు మా ఆవిడదే....?! | 79 - 87 |
| 12. | బొమ్మతుపాకి | 88 –96 |
| 13. | సగటు మనుష్యులు | 97 - 104 |
| 14. | మాలిష్ | 105 - 110 |
| 15. | డిప్ప | 111 - 117 |

# 1. బాలామణి బడ్జెట్

## ఇందలి పాత్రలు

| | | | |
|---|---|---|---|
| **1.** | **రమేష్** | **-** | **ఎంప్లాయ్** |
| **2.** | **బాలామణి** | **-** | **రమేష్ భార్య** |
| **3.** | **బంగారమ్మ** | **-** | **తల్లి** |
| **4.** | **రేష్మ** | **-** | **కూతురు** |
| **5.** | **సాంబ** | **-** | **కొడుకు** |

రమేష్ : బాలా ! బా .... లా ! నిన్నే ఉన్నావా లోపల.

బాలమణి: (వస్తున్నట్లుగా) అబ్బబ్బ! ఏమిటా గోల ఎంత సేపూ రామనామ స్మరణలా బాలా బాలా అంటూ అదే పనిగా అరుస్తారే !

రమే : నా మాటలు నీకు అరుపులులాగున్నాయా! ఇంకా నయం ఉరుములనలేదు. మా అమ్మ ఎప్పుడూ మా రమేష్ నోర్లేనోడమ్మా! అంటూ వుంటుంది. ఇంతకీ నువ్వు లోపల చేస్తున్నదేమిటిట.

బాలా : పిల్లలతో బాటు ఈ 1994 -95 సంవత్సరానికి గాను వార్షిక కుటుంబ బడ్జెట్ తయారు చేస్తున్నాను.

రమే : బడ్జెట్టా! దేనికి సమర్పిస్తావు. పార్లమెంటుకా! అసెంబ్లీకా!

బాలా : బలేవారే ! ఇంట్లో తయారు చేసిన బడ్జెట్టు యజమానికి సమర్పించి ఆమోదముద్ర పొందడానికి గాని, ఏకంగా ఎసెంబ్లీలు, పార్లమెంటు దాక ఎందుకు?

రమే : బడ్జెట్టూ, గిడ్జెట్టూ అంటూ పెద్ద లిస్టోటి తయారు చేసుకొస్తే ఆమోదించ డానికి మా బాబుగారి సొమ్మూ, మీ బాబుగారి సొమ్మూ ఇక్కడేం మూలగడం లేదు.

బాలా : మీరెన్ని చెప్పండి ఇంట్లో సభ్యులందరూ ఏకగ్రీవంగా అంగీకరించేశారెప్పుడో! నేను దానికిప్పుడు తుది రూపమిచ్చాను. మీరు వేయాల్సిందల్లా ఆమోదముద్రే!

రమే : ఆ! ఆ! వాళ్ళకే ఆర్చేవాళ్ళా! తీర్చేవాళ్ళా! బరువు మోసేవాడిని నేనైతే...! మధ్య వాళ్ళదేంపోయింది. ముందు కాసిన్ని మంచి నీళ్ళందుకో, ఎండనబడొచ్చా !

బాలా : అలాగే! (ఇస్తున్నట్లు) ఇంద.

రమే : (తాగినట్లు) అమ్మయ్య! ఇప్పుడు చెప్పు.

బాలా : అదంతా రాత్రి 7 గంటలకు చెబుతాను. సాంబుకూడా లేడు. అమ్మాయి స్నేహితురాలింటికెళ్ళింది.

రమే : బాగుంది. దాన్ని సమర్పించడానికి భారత కాలమాన ప్రకారం వారం, వర్జ్యం, పగలు రాత్రీ ఒకటి తగలడిందా! బ్రతికించావు సాయంత్రం 6.59 నిమిషాలదాకా బెంగలేదైతే.

బాలా : (దగ్గరకొచ్చి లబ్జుగా) మీరు ప్రతీ చిన్నవిషయానికీ సెన్సిటివ్‌గా ఫీలైపోతారు.

రమే : అంటే Take it easy అనుకోవాలా! డబ్బుతోటి పని. మీ అందరి కోర్కెలూ తీర్చడం నావల్ల అయ్యే పనికాదు.

బాలా : (చిరాకుగా) మరటువంటప్పుడు మీరు పెళ్ళి చేసుకోకుండా బ్రహ్మచార్లాగే ఉండి పోయి ఉండాల్సింది. అంతా మిగిలిపోయేది. పిల్లల్ని కని వాళ్ళనీ, నన్నూ సుఖపెట్టక పోవడం అసమర్థత అనిపించుకుంటుంది. మీ పద్ధతేం నచ్చలేదండీ!

రమే : ఆ! చెప్పడం మరిచిపోయాను. మా అమ్మ రెండ్రోజుల్లో ఇక్కడి కొస్తోందట మనవల్ని చూద్దామని, గోవిందు చెప్పాడు.

బాలా : అమ్మో! ఆవిడొచ్చిందంటే నాపనిఖాళీ! ఏడున్నర, ఎనిమిదింటికి గాని లేవదు. వేణ్ణీళ్ళతో గాని ముఖం కడగదు. అమ్మో! ఆ కష్టాలు ఊహించుకుంటేనే భయంగా వుంది. పిల్లాడ్ని కాలేజీకి పంపి, మిమ్మల్ని ఆఫీసుకు పంపించే టప్పటికి నాకు నీర్సమొస్తుంటే, ఆవిడొచ్చిందంటే సంసారన్ని వీధిన బడేస్తుంది. అమ్మో నీర్సం అప్పుడే!

రమే : అదేవిటే అలాగంటావు. రేపు నీ కోడలూ నిన్ను అలాగనుకుంటే అప్పుడేమంటావు. అయినా మా అమ్మ కాలంగడిచిన మనిషి. ఎన్నాళ్ళు బ్రతుకుతుంది. దానికీ.

బాలా : మీరెన్ని చెప్పండి. మీ అమ్మొస్తే మీరు సేవలు చెయ్యండి గాని నా వల్లగాదు. ఆవిడకి నాకూరలునచ్చవు. వంటనచ్చదు. స్నానానికి నీళ్ళు కాస్త చల్లారితే మళ్ళీ వెచ్చపెట్టమంటుంది. ప్రతీ దానికీ వితండవాదం చేస్తుంది. నా కొడుకిల్లు నాయిష్టం అంటూ పీక్కు తింటుంది.

రమే : నేనలా బజారు దాకా వెళ్ళొస్తాను.

బాలా : ఎన్నడూలేనిదివ్వాళ మీరు మార్కెట్‌కెళ్ళడమా! చిత్రంగా వుందే! సాంబు వచ్చాక

పెట్టాను. రాబడి లేనప్పుడు అక్కడుండి బాముకునే దేవిటని అబ్బాయినడిగి కాస్త డబ్బుసర్దుబాటు చేస్తానంటే కాశీ, రామేశ్వరం వెళ్ళొద్దామని. అమ్మా! మంచినీళ్ళందుకో!

సాంబు : (తిరిగొస్తూ) బలే బామ్మా! అయితే నీ బడ్జెట్ నువ్వు తయారు చేసి నాన్న ఆమోదానికి తెచ్చావన్నమాట.

బంగా : (అర్థంగానట్లు) ఏవిటీ! బడ్జెట్ అంటాడు కుర్రకుంక. నువ్వుకూడా ఓ బడ్జెట్ తయారు చేశావేంటి? అబ్బాయి సంపాదించిన దాన్లో నాలుగు రాళ్ళు వెనకేసుకోకుండా ఖర్చులు పెంచుకుంటూ పోతే రేపు పిల్లలకి చదువులు, పెళ్ళిళ్ళు ఎలాచేస్తాడు.

సాంబు : బాగా చెప్పావు బామ్మా!

బాలా : ఇంద అత్తయ్యా! మంచినీళ్ళు.

బంగా : (తాగిస్థిమ్మిత పడినట్లు) ఏడి అబ్బాయి కన్పించడే!

బాలా : ఆ! ఏముంది. ఏదో మీటింగని బైటికెళ్ళారు. మీరు రెండ్రోజుల్లో వస్తారని ఇందాక గావును అన్నారు.

బంగా : ఏడ్చినట్లుంది. రేపు పాడ్యమి. ఎల్లుండి ఒకటవ తారీఖు మళ్ళీ పాల వతను మొదలు పెట్టాలి. అందుకే ఈ బసరంకులు పళ్ళేక బయల్దేరి వచ్చేశా! ఏరా సాంబూ బాగా చదువు తున్నావా!

సాంబు : బాగానే చదువుతున్నాను బామ్మా!

బాలా : ఎప్పుడు బయల్దేరారో ఏమో! పెందరాళే భోజనం చేసిపడుకుందురిగాని.

బాంగా : ఇప్పుడు స్నానం చేసే ఓపికలేదు. భోజనం వడ్డించేయ్! ప్రొద్దున్న తలంటుకుంటాను. ఓ సోలెడు కుంకుడికాయలు కొట్టిపెట్టు. ఈ సబ్బులూ, షాంపూలూ నాకు సరిపడవు.

బాలా : అలాగే అత్తయ్యా!

సాంబు : బామ్మా! అక్కయ్యకి డాక్టరీ చదువు అయిపోయింది గదా! ఈ ఊళ్ళోనే ప్రాక్టీసుపెడుతుందట.

బంగా : ఆ! అలాగా! మంచిదేలే! అందుబాటులో ఉంటుంది. నేనొకసారి దానితో చెకప్ చేయించుకోవాలి. అవును. అంతడబ్బెక్కడిది.

సాంబు : నిన్న నాన్న బ్యాంకు దోచుకొచ్చారు. లేక పోతే ఏవిటి బామ్మా! మనకున్న దాంతో నే ప్రాక్టీసు ప్రారంభించాలి. రేపు అక్క మంచి డాక్టర్‌గా పాపులర్ అయితే ఆ క్రెడిట్ ఎవరిది?

బంగా : ఓరి గడుగ్గాయ్! మాటలకేవిటి ఎన్నైనా చెబుతావు. ఇప్పటికే దాని చదువుకని రెండెకరాలమ్మేశాడు. ఇప్పుడు హాస్పత్రి పెట్టాలంటే కనీసం లక్ష రూపాయలు

అవుతుంది. రేపు దాని పెళ్ళి చెయ్యాలంటే ... మళ్ళీ ... ఎంత ఖర్చు.

బాలా : (వస్తున్నట్లు) అత్తయ్యా! భోజనం వడ్డించాను రండి.

బంగా : అమ్మా! కడుపునిండిపోయింది. రేష్మచేత హాస్పత్రిపెట్టిస్తున్నావట గదూ! ఎంతకైనా తగ్గదానివే! వాడు వాళ్ళ నాన్నపోయిన కాణ్ణుంచీ ఏ రోజూ సుఖ పడలేదు. అంతా వాడిమీద పడిడబ్బు డబ్బు అంటూ దండయాత్ర చేస్తుంటే ఒక్కరెక్క పాటాయె. ఎలా సంపాదించి తెచ్చి మిమ్మల్ని సంతృప్తి పర్చగలడు. ఎక్కడ అ ఘోరిస్తున్నాడో వెర్రి నాగన్న.

సాంబు : ఏవిటి బామ్మా! నాన్నగారిని అంత చంటి కుర్రాడుగా చేసి మాట్లాడతావు. వెళ్ళి భోజనం చేసిరా!

బంగా : సరే! ఏది తప్పినా తప్పక పోయినా సాపాటు తప్పదుగదా!

(విరామ సంగీతం వినిపుస్తుంది)

(రేడియోలో "కౌశల్యా సుప్రజారామ పూర్వా సంధ్యా ప్రవర్తతే....."
శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం విన్పిస్తుంది. అది స్లోకాగానే)

రేష్మ : డేడీ! రేపు ఫస్టు కదూ! పేపర్ బిల్ కట్టాలట. ఆ కుర్రాడు రేపట్నుంచి రాడుట. మరో కుర్రాడు వస్తాట్ట! వాకిట్లో డబ్బు కోసం నిల్చున్నాడు.

బాలా : నువ్వెళ్ళి రేపు ఆ వచ్చిన కుర్రాడికే కడతారని చెప్పి పంపించు. రాత్రి పొద్దుపోయి వచ్చారు. కాస్సేపు ఆదమరిచి నిద్రపోనియ్యి.

కుర్రా : అమ్మా! పేపర్ బిల్.

బంగా : ఎవర్రా? ఆరేడియో కట్టండర్రా! అలా చెవికోసిన మేకలా అరుస్తాడు. చూడరా సాంబూ!

సాంబు : నువ్వు పూజచేసుకో బామ్మా! వాడిని అక్కపంపించేస్తుందిలే!

బాలా : అత్తయ్యా! కాఫీ ఇక్కడ పెడుతున్నాను. పూజకాగానే తాగేసెయ్యండి. లేకపోతే చల్లారి పోతుంది.

రేష్మ : మమ్మీ! గ్యాస్ బండ అయిపోవస్తున్నట్టుంది. ఎర్రమంటొస్తూ ఆరిపోబోతూంది.

బాలా : ఏవిటే ప్రతీదీ ఇంతున్నది అంత చేస్తావు చంటిపిల్లలా! చూడు. రేష్మా ఆ గదిలో స్పేర్ సిలెండర్ ఉంది తీసికొచ్చి తగిలించి ఇదక్కడ తగలేయ్.!

రేష్మ : ఆపని నావల్లగాదు.

బంగా : అయ్యో! అయ్యో! ఇదెక్కడి చోద్యమే! ఖాళీ సిలెండర్ తీసి కొత్త సిలెండర్ తగిలించలేవటే మనవరాలా! ఇక నువ్వు వైద్యం చేసి జనాన్నేం ఉద్ధరిస్తా!

రేష్మ : బామ్మా! నువు టూ మచ్‌గా మాట్లాడుతున్నావు. సాంబూ బండ మార్చవూ!

సాంబు : అలాగే అక్కా !

బంగా : అబ్బాయి లేచాడా కోడలు పిల్లా!

బాలా : లేవలేదత్తయ్యా!

బంగా : బారెడు పొద్దెక్కింది. (గదిలోకి వెళ్ళి నట్లు) అబ్బాయ్! లే నాన్నా! రాత్రి నేను పదిగంటలకు వచ్చాను. నువ్వొచ్చేటప్పటికి పదకొండయ్యుంటుందేమో! మాటలు వినపడినియ్యి. లేచి వచ్చి పలకరించాలని, మళ్ళీ ఎందుకులే నిన్ను ఇబ్బంది పెట్టడం అని పడుకుండి పోయాను. రేష్మ నువ్వొచ్చిన అరగంటకి స్నేహితురాలి ఇంటి దగ్గర్నుంచి పుట్టిన రోజు పార్టీకెళ్ళి వచ్చింది.

రేష్మ : (కొద్ది దూరంనుండి అన్నట్టుగా) ఏవిటి మమ్మీ! ప్రొద్దున్నే ఈవిడ సుప్రభాతం. నేనెక్కడికెళ్ళేదీ డేడీతో చెప్పడానికి ఈవిడెవరు? నాయిష్టం నేనేం చిన్నపిల్లనా!

బాలా : రేష్మా! నువ్వు కాస్సేపు నోటికి పులిస్టాపు పెడతావా. ఆవిడసలే గాలు మనిషి. ఆవులిస్తే ప్రేవులు లెక్కపెడ్తుంది. ఇప్పటికే బడ్జెట్ అంటూ మనసాంబు నోరు జారాడు. నువ్వు హాస్పత్రి పెడ్తున్నట్లు తెలిసి పోయింది.

సాంబు : బామ్మ నాన్నగారిని ఎలాగైతే లేపేసింది. బాత్‌రూమ్‌కి వెళ్ళారు.

రేష్మ : ఇంక భరించలేని బోర్! అయన మెదడు తినేస్తుంది. దిగ్రేట్ బ్రైన్ ఈటర్ ఇన్ ఇండియా.

బాలా : నెమ్మది. విన్నదంటే ఇల్లు ఎగిరిపోయేలా అరుస్తుంది. దాంతో నలుగురూ వింటారు. గుట్టుగా వున్న సంసారం వీధికెక్కుతుంది.

(విరామ సంగీతం.)

బంగా : ఏవర్రా అంతా వచ్చినట్లేనా! నేను చెప్పబోయే విషయాలు సాంతం జాగ్రత్తగా వినిపించుకోండి.

సాంబు : బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు, గవర్నర్‌గారి ప్రసంగం.you are attention please.

బంగా : సంసార అభివృద్ధికోసం, ఆర్థిక ప్రగతి కోసం ఏవో కొత్త కొత్త నిర్ణయాలు ఏటేటా తీసుకోవడం జరుగుతుంటుంది. పాత ఒక రోత, కొత్త ఒక వింత. సంసారంలో ఆటుపోటులు వస్తుండడం సహజం. అలాగే సమస్యలు ఎప్పటికప్పుడు కొత్తవి పుట్టుకొస్తూండడం కూడా అంతే సహజం. దేనికైనా డబ్బు కావాలి. ధనం మూలం ఇదం జగత్తు' అన్నారు పెద్దలు. ఇంటి యజమాని రాబడిని బట్టి మనం ఖర్చులు నియంత్రణ చేసుకోగలిగితే ఆ సంసారం దేశ అభివృద్ధికి, ప్రగతికి అద్దం పడుతుందని నా అభిప్రాయం.

సాంబు: : వండర్‌ఫుల్ బామ్మా! నిజంగా దేశానికి ప్రధమ పౌరసత్వం గల ప్రెశిడెంట్‌లా ప్రసంగించావు. ఇదే సంసారానికి యజమాని అప్లై చేసుకోవాలి అన్నట్లు చక్కగా విశ్లేషించి చెప్పావు. హేట్సాఫ్ టుయూ.

బాలా : (నెమ్మదిగా) నీ బామ్మ గొప్ప నువ్వే మెచ్చుకోవాలి. ఉ! ఉ! ఏమో నాకివేం తెలియవు. అమ్మాయికి చదువు అయిపోయింది. అందుచేత ఈ వూళ్ళోనే ఆసుపత్రి

# End of Preview.

# Rest of the book can be read @

http://kinige.com/book/Balamani+Budget

* * *